DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, నవంబర్ 29, 2025




లాటరీ నిర్వాహకుడిపై
# కేసు నమోదు

- డిడి 9 వరుస కథనాల ఎఫెక్ట్
- 5001 రూపాయిలకు ఒక టోకెన్ అమ్మకాలు
- లాటరీ టోకెన్ లు ఎంతమందికి అమ్మినారు అంటూ ఆరా
- లాటరీతో సంబంధం ఉన్న అందరిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరిక

9 లో



## మేడారం పర్యటనకు ముగ్గురు మంత్రులు, ఎంపీ

- జాతర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలన
- సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు

4 లో



# అటవీ శాఖలో వసూల్ రాజా

- అన్ని కలెక్షన్లు ఆయన ద్వారానే..
- అధికారికి నమ్మిన బంటుగా బాధ్యతలు
- బొగ్గు లారీల మామూళ్ల వసూళ్లో కీలకపాత్ర..
- జేసీబీ ల నుండి ట్రాక్టర్ల వరకు ఇసుక నుండి ఇటుకల వరకు వసూళ్ల పర్వం
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా అటవీ శాఖ

2 లో

కంచె చేను మేసే చందంగా ఉంది అటవీ శాఖ అధికారుల తీరు. ప్రస్తుతం ఆ శాఖపై అవినీతి ఆరోపణలు ఎక్కువైపోయాయి. కొందరు అధికారులు చేస్తున్న తీరుతో అప్రతిష్ట పాలవుతుంది. మట్టి వాగుల నుండి ఇసుకను తోడేస్తూ అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారితో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలు పెరిగిపోతున్నాయి. వీరు చేస్తున్న అవినీతి వలన నిబద్ధత పనిచేస్తున్న అధికారులకు కూడా ఈ అక్రమాల మరకలు అంటుతున్నాయి. మొన్నటికి మొన్న బొగ్గు లారీల నుండి అనాధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్న సంగతి విధితమే అయినప్పటికీ ఇంకా అనేక విషయాల్లో అవినీతి వసూల్ రాజ్యం ఏలుతోంది. ఎవరి అండతో సాగుతోంది ఈ అక్రమాల సామ్రాజ్యం.

- మణుగూరు, డిడి9 వార్త

## మొర్రవాణి గూడెంలో మహిళాపై దాడి

- ఇసుక ర్యాంపు నిర్వహణే ప్రధాన కారణం
- దాడిలో ఇసుక ర్యాంపు కమిటీ సభ్యుల పేర్లు
- గ్రామస్తుల మధ్య చిచ్చు పెట్టిన ఇసుక ర్యాంప్
- నిన్నటిదాకా అన్నదమ్ములు లాగా కలిసి ఉన్న గ్రామస్తులు
- నేడు ఒకరిపై ఒకరు భౌతిక దాడులు
- జాతీయ రహదారిపై మూడు గంటలు సాగిన ధర్నా
- ఉన్నతాధికారులు వచ్చేదాకా లేచేది లేదంటూ అల్లిమేటం పురుగుముందు డబ్బాలతో రోడ్డుపై బైఠాయింపు

2 లో






సైబర్ మోసానికి రూ. కోటిన్నర
# టోకరా

- ఫేస్‌బుక్ 'స్నేహం'తో భద్రాద్రి వాసికి భారీ నష్టం...
- అధిక లాభాల ఆశతో నిండా మునిగిన బాధితుడు
- భద్రాద్రి వాసికి చేదు అనుభవం
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి

11 లో



# అటవీ శాఖలో వసూల్ రాజా

- అన్ని కలెక్షన్లు ఆయన ద్వారానే..
- అధికారికి నమ్మిన బంటుగా బాధ్యతలు..
- బొగ్గు లారీల మామూళ్ల వసూళ్లలో కీలకపాత్ర..
- జేసీబీ ల నుండి ట్రాక్టర్ల వరకు ఇసుక నుండి ఇటుకల వరకు వసూళ్ల పర్వం
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా అటవీ శాఖ..





**మణుగూరు, డిడి9 వార్త :** అటవీ శాఖ పేరుతో పనిచేయాల్సిన విభాగం, ఇప్పుడు అక్రమ వసూళ్లకు కేంద్ర బిందువుగా మారిందన్న ఆరోపణలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అడవులను కాపాడాల్సిన శాఖే అడవులు, ఖనిజాలు, ఇసుక, ఇటుకలపై చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతోందన్న విమర్శలు బలపడుతున్నాయి. ఒకే వ్యక్తి చేతిలో అన్ని కలెక్షన్ల పగ్గాలు ఇవ్వడంతో ఆ వ్యక్తి 'వసూల్ రాజా' అవతారం ఎత్తాడు. ప్రస్తుతం ఆయన వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బొగ్గు లారీలు, ఇసుక ట్రాక్టర్లు, జేసీబీలు, ఇటుక బట్టీలు అన్నింటి నుంచి వసూలు ఈ ఒక్కరి చేతుల మీదుగానే జరుగుతోందని క్షేత్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిరోజూ అడవీ మార్గాల ద్వారా వెళ్లే బొగ్గు లారీల నుంచి 'ప్రత్యేక ప్యాకేజీ' పేరుతో మామూలు వసూలు సాగుతున్నట్లుగా సమాచారం. ఒక్కో లారీ నుంచి వందలు కాదు వేల రూపాయలు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు బయటపడు తున్నాయి. జేసీబీలు, ట్రాక్టర్లు, ట్రక్కుల నుంచి సిస్టమేటిక్ వసూళ్లు ఇసుక తవ్వకాలు, మట్టి తరలింపు, అక్రమ రవాణా ఏ వాహనం అడవి సరిహద్దు దాటినా ముందుగా 'సెటిల్మెంట్' జరగాల్సిందేనన్న పరిస్థితి నెలకొందని తెలిసింది. ఒక ముఠా తరహాలో వసూల్ల వ్యవస్థ నడుస్తోందన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. ఇంత పెద్ద స్థాయిలో రోజువారీగా వసూళ్లు జరుగుతున్నా, పైస్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారులు మౌన మద్దతు ఇస్తున్నారా..? లేక వాటాలో భాగం పొందుతున్నారా..? అన్న ప్రశ్నలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రజల్లో అటవీ శాఖపై నమ్మకం కోల్పోయిన పరిస్థితి. "అడవులను కాపాడాల్సిన వారే వాటిని అమ్ముకునే స్థాయికి దిగజారారు" అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అవినీతి ఆరోపణలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వసూల్ వ్యవస్థ వెనుక ఉన్న అసలు పెద్ద తలలు ఎవరు..? దీని మూలాలు ఎక్కడ ఉన్నాయి..? అన్న విషయాలు వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం బలపడుతోంది.

- ఇసుక ర్యాంపు నిర్వహణే ప్రధాన కారణం
- దాడిలో ఇసుక ర్యాంపు కమిటీ సభ్యుల పేర్లు
- గ్రామస్తుల మధ్య చిచ్చు పెట్టిన ఇసుక ర్యాంప్
- నిన్నటిదాకా అన్నదమ్ములు లాగా కలిసి ఉన్న గ్రామస్తులు
- నేడు ఒకరిపై ఒకరు భౌతిక దాడులు
- జాతీయ రహదారిపై మూడు గంటలు సాగిన ధర్నా
- ఉన్నతాధికారులు వచ్చేదాకా లేచేది లేదంటూ అల్టిమేటం పురుగుముందు డబ్బాలతో రోడ్డుపై బైఠాయింపు

# మొర్రవాణి గూడెంలో మహిళాపై దాడి



**వెంకటాపురం,నవంబర్ 28 (డిడి 9 వార్త) :** నిన్నటిదాకా అన్నదమ్ములు లాగా కలిసి ఉన్న ఆ గ్రామస్తులు ఇసుక ర్యాంపు పుణ్యమా అని ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకునే అంతవరకు వచ్చిన సంఘటన వెంకటాపురం మండలం మొర్రవాని గూడెం గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముర్రవానిగూడెం ఇసుక ర్యాంపు వెళ్ళు దారి వ్యవసాయ పనుల కోసం ఇక్కడ రైతులు మేము నిర్మించుకోగా అదే దారిలో ఇసుక ర్యాంపుకు సంబంధించిన లారీలు పగలనకా రాత్రనక తిరుగుతున్నాయని, దీనివలన పంటలకు ఏర్పాటు చేసుకున్న కంచెలు నాశనం అవుతున్నాయని, ఇసుక లారీల ప్రయాణ వలన లేచే దుమ్ము వలన పంటలు సరైన ఎదుగుదల లేక దిగుబడి రావడం లేదని, అదేవిధంగా భారీ యంత్రాలతో గోదారిలో ఇసుకను తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గత రెండు రోజులుగా మురవానిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇదే విషయంపై శుక్రవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళుతున్న మహిళలపై ఇసుక ర్యాంప్ కమిటీ సభ్యులు దాడి చేశారని, మురవానిగూడెం ప్రాంతానికి చెందిన రైతులు తమకు న్యాయం చేయాలని.. ఉన్నతాధికారులు ఇక్కడికి రావాలని.. పురుగు మందు డబ్బాలు పట్టుకొని జాతీయ రోడ్డుపై బైఠాయించారు. స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు వారి వద్దకు చేరుకొని సర్ది చెప్పినప్పటికీ, ఉన్నతాధికారులు కలెక్టర్, ఐ.టి.డి.ఏ పి.ఓ వస్తే కానీ మేము జాతీయ రహదారిపై నుంచి వైదొలగమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంట తర్వాత అక్కడికి చేరుకున్న స్థానిక సీఐ ముత్యం రమేష్.. అక్కడ రైతాంగంతో చర్చించి, మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని, ప్రస్తుతానికి గోదావరిలో ఇసుక లోడింగ్ ఆపివేస్తామని,మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన తర్వాత రైతులు తమ ఆందోళన విరమించారు. ఈ ఆందోళనతో సుమారు మూడు గంటల పాటు జాతీయ రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచి పోయాయి. ఈ ఆందోళనలో స్థానిక రైతులు, పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ముమ్మరంగా మేడారం పనులు..!!

- చివరిదశ గద్దెల నిర్మాణం పనులు,,
- ఊపందుకున్న ఊరిలొ ప్రధాన రోడ్డు విస్తరణ,,
- ప్రరంభమైన జంపన్నవాగులొ ఇసుక చదును పనులు,,
- ముమ్మరంగా సరే నాణ్యతగా ఉన్నట్లేనా?



**ఏటూరునాగారం క్రైం నవంబర్ 28 డి డిడి( 9 వార్త )**

మహాజాతర సమీపిస్తుంది భక్తులరద్దీ భాగాన పెరిగేంది, పనులుకూడ ముమ్మరంచేశారు ,గద్దేలనిర్మాణం పనులు కూడ దగ్గరపడ్డాయి, అంతెకాకుండా సమ్మక్క సారలమ్మ గద్దెల విస్తరణ పనులుకూడ పురోగతిలొ ఉన్నాయి దీంతొపాటుగా ప్రహరీగోడ పనులు పూర్తయినాయి స్తంబాలను కూలీలు నిలబెడుతున్నారు ఒకదశలొ ప్రారంబోత్సవానికి సిద్దంగా ఉన్నాయి, పూజారులు కుడా దేవతలను నిలిపెందుకు సిద్దంగా ఉన్నారు

**ఊపందుకున్నరోడ్డు విస్తరణ!**

మేడారంఊరిలోరోడ్డు విస్తరణ పనులు ఊపందుకున్నాయి.మూలమలుపునుంచి గద్దెలవరకు, అక్కడినుంచి ఐ టి డి ఏ అవతల నుంచి జంపన్నవాగు ఇవతల దాక సి సిరోడ్డుపనులు చేస్తున్నారు, ఎందుకంటె భక్తులరాక పెరుగుతుంది ఈవిషయాన్ని దృష్టిలొ పొట్టుకుని మంత్రిసీక్క,,కలెక్టర్ దృష్టిపెట్టి పనులను ముమ్మరం చేయాలను పలుదపాలుగా ఆదేశాలు జారీచేశారు, కాంట్రాక్టర్ కూడ పనులుతొందరగా పూర్తిచేసె దిశగా చూస్తున్నారు, ఈరోడ్డునిర్మాణం పూర్తయితె లక్షలాదిమంది భక్తులకు రవాణా సులభతరం అవుతుందంటున్నారు,

**జంపన్నవాగులొ ఇసుకచదు ను పనులు,,!!**

జాతరపనుల్లొ భాగంగా జంపన్నవాగులొ ఇసుకచదును పనులు ప్రారంభమయ్యాయి, వాగుపొడవున కందకాలు, గుంతలు తీసి ఉన్నాయి దీంతొభక్తులుకు జాతరసమయంలొ నీల్లువదులితె ఇబ్బందులు ఏర్పడుతాయి, అందువలన ఊరట్టం తూముల వాగు,,జంపన్నవాగు లోని ఊరట్టంకాజువె వద్దగల ఇసుకను టిప్పర్లలొ తీసుకెల్లు వంతెన నుంచి కొత్తూరు కాజువె దగ్గరపోస్తున్నారు అదంతా ట్రాక్టర్లతొ చదునును చేస్తున్నారు ఈపనులకు ప్రభుత్వం సుమారు రూ 5 కోట్లును కేటాయించినట్లు తెల్సింది, జాతర సమయంలొ జంపన్నవాగులొ ఇసుకచదును పనులకు మూడురోజులకు ఇంతడబ్బు కేటాయించడం దుబారా చేయడమె అవుతుందనె విమర్సలు వస్తున్నాయి జాతర అనంతరం ఏమి మిగలదు వరదకు కోట్టుకపోయిన ఇసుకతప్ప అనేది వాస్తవంగా జరుగుతుంది,

# మహాత్మ జ్యోతిరావు పూలే కి ఘన నివాళి అర్పించిన తెలుగు తమ్ముళ్లు

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**



రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం ఐనా టీ ఎన్ టీ యూ సి, పార్లమెంట్ అధ్యక్షులు ముదిగంటి దామోదర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి పురస్కరించుకొని అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదట మహిళలకు వితంతు వివాహం కాని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తన భార్యకి చదువు నేర్పించి పూలే పేరుతో పాఠశాలను ఏర్పాటు చేసి అట్టడుగున ఉన్నా మహిళలకు చదువు నేర్పించిన గొప్ప వ్యక్తి అయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు పెగడపల్లి రాజనర్సు, టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మరియు తెలుగు దేశం పార్టీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు బేక్కం వీరేందర్, సుందిల్లా స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల భారీగా కాంగ్రెస్ చేరిక

- ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కండువా కప్పి ఆహ్వానం



**గోవిందరావుపేట, నవంబర్ 28, డి డి 9 వార్త**

మండలంలోనిచల్వాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మొద్దులగూడెం గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ వీరికి కాంగ్రెస్ కండువాలను కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ విధి-విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పథకాలు ఆకట్టుకోవడంతో తొడుసు కుమార్, కత్తుల రాజాలు, యనగందుల మొగిలి తదితర బీఆర్ఎస్ నాయకులు పార్టీ మార్పు నిర్ణయం తీసుకున్నారు.

**ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ**

“రేవంత్ రెడ్డి నాయకత్వంలోరాష్ట్రంలో ప్రజా పాలన ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ రెండు సంవత్సరాల్లో ములుగు నియోజకవర్గం పొందుతున్న అభివృద్ధి అంతా మంత్రి సీతక్క కృషి ఫలితం. ప్రస్తుతం ములుగు నియోజకవర్గంలో 2,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరుగుతుండటం సీతక్క విజన్‌కు నిదర్శనం” అని పేర్కొన్నారు. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీనే ప్రజలు నమ్మి ముందుకు వస్తున్నారని అన్నారు. సీతక్క లక్ష్యం ములుగు జిల్లాలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడపడం అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాలదుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, తండా రవి, వాసం శ్రావణ్, చింతపండు లక్ష్మీనారాయణ, ఇర్ప విజయ తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న ధరల దృష్ట్యా వి డి ఏ. పాయింట్స్ పెంచడంలో కార్మిక శాఖ వైఫల్యం

- వెంటనే పెరుగుతున్న దరల దృష్ట్యా వేతనాలు పెంచాలి.
- శనిగల శ్రీనివాస్ ఏ సి డబ్ల్యూ యూ,రాష్ట్ర అధ్యక్షులు.

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**

ఈ రోజు ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిలక్ నగర్ లోని సీ జోన్ లో గేట్ మీటింగ్ జరిగింది.ఈ గేట్ మీటింగ్ కు ఏ సి డబ్ల్యూ యూ,రాష్ట్ర అధ్యక్షులు శనగల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ

అక్టోబర్ నెల పూర్తయినా గాని నేటికీ వి డి ఏ,పాయింట్స్ గెజిట్ కార్మికశాఖ విడుదల చేయకపోవడం కార్మికులకు నష్టదాయకమైన చర్య అని ఏ సి డబ్ల్యూ యూ,రాష్ట్ర అధ్యక్షులు శనగల శ్రీనివాస్ విమర్శించారు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలువలన నిత్యావసర వస్తువులు ధరలుతో పాటు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఏ పాయింట్స్ పెరగవలసి ఉన్నది. సంవత్సరానికి రెండు పర్యాయాలు ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వినమయ ధరల సూచిక ఆధారంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (వి డి ఏ ) పాయింట్స్ ను విడుదల చేయవలసి ఉన్నప్పటికీ అక్టోబర్ నెల పూర్తయినా,ప్రకటించకపోవడాన్ని ఏ సి డబ్ల్యూ యూ,ఖండిస్తుంది. నేటికీ విడిఏ గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం కార్మికులకు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని, అది యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చాడమేనని ఏ సి డబ్ల్యూ యూ ,రాష్ట్ర అధ్యక్షులు శనగల శ్రీనివాస్ అన్నారు. తక్షణమే కార్మికశాఖ విడిఏ పాయింట్స్ విడుదలచేయాలని ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏ సి డబ్ల్యూ యూ ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఇంకా ఈ కార్యక్రమంలో చంద్రా రెడ్డి, సతీష్, సురేష్, శంకర్ జగన్ శేషు, రమణ, గోవిందు, ఐలమ్మ, తిరుపతమ్మ, శారద, లక్ష్మీ, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య

**మణుగూరు, నవంబర్ 28, డీడీ9 వార్త**

గ్రామ పంచాయతి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణను ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య శుక్రవారం మణుగూరు, పినపాక మండలాల్లో నిర్వహించారు. నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఆమె, అభ్యర్థులు నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పత్రాలను సమర్పిస్తున్నారా అనే విషయంపై సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతి ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ వివరాలు అత్యంత పారదర్శకంగా, నిర్దిష్టంగా నమోదు కావాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవడం, అన్ని రకాల వ్యయాలు అదే ఖాతా ద్వారా నిర్వహించడం తప్పనిసరి అని గుర్తుచేశారు. వ్యయ లెక్కలను సమయాను కూలంగా సమర్పించకపోతే అభ్యర్థిత్వం రద్దుకు గురయ్యే అవకాశాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నిబంధనలు పూర్తిగా పాటించాలని, ఎటువంటి ప్రచార వ్యయం అయినా సరైన రికార్డులతో నమోదు చేయాలని పరిశీలకురాలు సూచించారు. జిల్లా ఎన్నికల అధికారులతో సమన్వయంతో మిగిలిన నామినేషన్ ప్రక్రియను కూడా పర్యవేక్షిస్తామని ఆమె తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## జంపన్న ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

భూక్య జంపన్న ఆధ్వర్యంలో 23వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం రోజున విజయవంతంగా నిర్వహించారు. ఆపరేషన్ నిమిత్తం శంకర కంటి హాస్పిటల్ కు పంపించగా కంటి సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న వారు శుక్రవారం ములుగు చేరుకున్నారు. వారితో భూక్య జంపన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని నెల రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో ఇప్పటివరకు 14680 మంది వివిధ గ్రామ ల మండలాల ప్రజలకు ఉచిత బీపీ, షుగర్,ఇతరేతర టెస్టులు చేయించడం జరిగింది. అందులో డాక్టర్ల సలహా మేరకు అవసరం రీత్యా ఉచిత మందులు ఇవ్వడం జరిగింది.



## వెంకటాపూర్ లో లక్ష్మీదేవర కృష్ణుడి కళ్యాణ మహోత్సవం...

- **ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో**

వెంకటాపూర్ నవంబర్ 28 మండల కేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర కృష్ణుడి కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి, లక్ష్మీ దేవర వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవర యొక్క ఆశీస్సులు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, నాయకులు మిల్కురి ఐలయ్య, చీకుర్తి రమేష్ ,మామిడి శెట్టి స్వామి, కుల పెద్ద మనుషులు గుర్రం రాజు, గుర్రం రమేష్ ,పెరుక పోశాలు, గాలి సమ్మయ్య ,మేకల రాజేష్, ముసలి కనకయ్య, గాలి లక్ష్మణు ,పొలం రమేష్, మేకల సమ్మయ్య, ఖమ్మం సారయ్య, పోలం కృష్ణ, గుర్రం సంపత్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి కోటి, మహిళలు ఉన్నారు.



# రామగుండం అభివృద్ధి దిశగా ముందడుగు

- **రూ.13వేల కోట్లు పవర్ ప్లాంట్‌కి రూ.4వేల కోట్లు హైడ్రో ప్రాజెక్ట్.**
- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అహర్నిశ కృషి ఫలితం.**
- **కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ కిరణ్.**

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**

రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చరిత్రలో నవంబర్ 26 సువర్ణాక్షరాలతో నిలిచిపోయే రోజు. నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడే శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ పట్టుదల, కృషి ఫలంగా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ భారీ నిర్ణయాలు తీసుకుంది. రామగుండం అభివృద్ధి కోసం మొత్తం రూ.17,000 కోట్ల భారీ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం నియోజకవర్గ ప్రజల్లో ఉత్సాహాన్ని ఇచ్చింది. అందులో భాగంగా రామగుండం పవర్ ప్లాంట్ విస్తరణకు రూ.13,000 కోట్లు, రూ.లింగాపూర్ ఓసీపీ-4లో 500 మెగావాట్ల హైడ్రో పవర్ ప్లాంట్‌కు రూ.4,000 కోట్లు ప్రభుత్వం ప్రకటించడంపై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టుల మంజూరులో మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాత్ర విశేషమని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ కిరణ్ తెలిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కలతో పలు సార్లు సమావేశాలు జరిపి అభ్యర్థనలు కొనసాగించడంతో ఈ సాఫల్యం సాధ్యమైందన్నారు. కొత్త ప్రాజెక్టులు రామగుండం ప్రాంతానికి పరిశ్రమల విస్తరణ స్థానిక యువతకు భారీగా ఉద్యోగావకాశాలు ప్రాంతీయ ఆర్థిక వృద్ధి తప్పకుండా కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. “ప్రజల అభివృద్ధే లక్ష్యంగా శ్రమించే నాయకత్వం ఫలితమే ఈ భారీ పెట్టుబడి”, రామగుండం ప్రజలు, సింగరేణి కార్మికులు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు అభినందనలు తెలుపుతున్నారని భాస్కర్ తెలిపారు.



## అధునాతన సాంకేతికతతో పోయిన ఫోన్‌ను గుర్తించి బాధితునికి అందజేసిన వాజేడు ఎస్.ఐ. జక్కుల సతీష్

**వాజేడు, నవంబర్ 28 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో 15 రోజుల క్రితం పోయిన మొబైల్ ఫోన్‌ను ఆధునిక సాంకేతికత సాయంతో కనుగొని యజమానికి తిరిగి అందజేశారు. వివరాలలోకి వెళ్తే ములుగు జిల్లా వాజేడు మండలంలోని కోయవీరాపురం గ్రామానికి చెందిన యనక శ్రీ మంజునాథ్ అనే వ్యక్తి వాజేడు నుండి తన గ్రామానికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో తన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా కోల్పోయాడు. వెంటనే ఆయన వాజేడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్.ఐ. జక్కుల సతీష్ వెంటనే స్పందించి, సీఈఐఆర్ (CEIR) పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ రమణతో కలిసి ఫోన్‌కు సంబంధించిన వివరాలను సేకరించి CEIR పోర్టల్‌లో నమోదు చేశారు. ఆ పోర్టల్ ద్వారా లభించిన లోకేషన్ ఆధారంగా పోలీసులు శ్రమించి, పోయిన మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా గుర్తించి మంజునాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సతీష్ మాట్లాడుతూ “ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను కోల్పోతే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలి. CEIR పోర్టల్ ద్వారా పోయిన ఫోన్లను గుర్తించడం పూర్తిగా సాధ్యమే” అని తెలిపారు.



# మేడారం పర్యటనకు ముగ్గురు మంత్రులు, ఎంపీ

- **జాతర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలన**
- **సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు**

**ఏటూరునాగారం క్రైం నవంబర్ 28 (డి డి 9 వార్త)**

మహా జాతర సమీపిస్తున్న తరుణంలో మేడారం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ముగ్గురు మంత్రులు, ఎంపీ హెలికాప్టర్ లో మేడారాన్ని ఆకస్మికంగా సందర్శించారు. శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క ముందుగానే మేడారం చేరుకున్నారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్ మేడారం చేరుకోగా, అధికారులు, పోలీసులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ ప్రాంతంలో పోలీసులు రోప్ పార్టీ ద్వారా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

**గద్దెలు, ప్రహరీ పనులపై నిశిత పరిశీలన**

జాతర నేపథ్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రులు, ఎంపీ సమగ్రంగా పరిశీలించారు. ప్రధానంగా గద్దెల నిర్మాణ పనులు, ప్రహరీ గోడ నిర్మాణం భక్తుల రాకపోకల కోసం నిర్మిస్తున్న మార్గాలు పనులు ఎక్కడా లోపం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రహరీ వద్ద ఏర్పాటు చేసిన కందకాలలో స్తంభాలు కదలకుండా బలంగా అమర్చాలన్నారు. నాణ్యమైన సామగ్రిని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

**పొంగులేటి ఆదేశాలతో అధికారుల్లో అలజడి**

పనుల తనిఖీ సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న కఠిన నిర్ణయాలతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రతి పనిని స్వయంగా పరిశీలిస్తూ, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. డెడ్‌లైన్ ప్రకారం పను పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ ప్రకారమే అన్ని పనులు జరగాలి. భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని శాశ్వత ఏర్పాట్లు చేయాలి” అని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, పోలీసు అధికారులు, పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, రోప్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.









# డిసెంబర్ 2న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

- **ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 28, డిడి9 వార్త**

డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు, భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు. శిలాఫలకం ఏర్పాటు, ఆవరణ అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, సందర్శకుల కోసం ఏర్పాటు చేయాల్సిన మార్గదర్శక బోర్డులు, పార్కింగ్ స్థలాలు, స్టేజీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యాల తనిఖీ వంటి అంశాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, లోటుపాట్లు ఏవైనా ఉన్న వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలి. విశ్వవిద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పర్యటన రూట్ మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అయన వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీసులకు యోగా తరగతులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 28, డీడీ9 వార్త**



హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులను నిర్వహించారు. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తెలిపారు. యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొనవచ్చని డిఎస్పీ అన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, 3టౌన్ సీఐ శివప్రసాద్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు...!

**ఎల్ బి నగర నవంబర్ 28 (డిడి9 వార్త)**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నేడు హయత్ నగర్ లో ఉన్నటువంటి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని అన్నారు. పూలే గారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రతి పౌరుడు ఆయన చూపిన సమాన హక్కుల మార్గంలో నడిస్తేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు పోవాలంటే పూలే గారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం అత్యవసరమని, ప్రజలందరూ ఆయనకు తగిన గౌరవం చూపే విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, దళిత నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి, బీజేపీ జిల్లా sc మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గోవిందా చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు ఈ. నర్సింహా, శక్తి సింగ్, అరుణ్, బీజేవైఎం నాయకులు ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# పార్టీ వ్యతిరేక చర్యలపై లకావత్ మమత చందులాల్‌కి హెచ్చరిక

**గోవిందరావుపేట, నవంబర్ 28, డి డి 9 వార్త**



పస్రా గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారిక అభ్యర్థిగా లావుడియా అరుణ-రామ చందర్ ని ఎంపిక చేసినట్లు మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహా స్పష్టం చేశారు. పార్టీ తరపున మరో అభ్యర్థి లేరని, ఎవరైనా తమ పేరును పార్టీ అభ్యర్థిగా ప్రకటించుకోవడం పార్టీ నియమావళికి విరుద్ధమని ఆయన అన్నారు. లకావత్ మమత చందులాల్ స్వయంగా అభ్యర్థిగా ప్రకటించుకోవడం పూర్తిగా పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణిస్తున్నామని తెలిపారు. పార్టీ నిర్ణయాలను పట్టించుకోకుండా తప్పుడు ఆరోపణలు చేయడం, అసత్య ప్రకటనలు విడుదల చేయడం, కార్యకర్తలను గందరగోళానికి గురిచేయడం సహించబోమని హెచ్చరించారు. "పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు కొనసాగితే లకావత్ మమత చందులాల్‌పై పార్టీపరమైన చర్యలు తప్పవు," అని మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహా కఠినంగా హెచ్చరించారు. లకవత్ చందులాల్ చేసిన ప్రకటనకు పార్టీకి ఎటువంటి సంబంధం లేదని కూడా స్పష్టం చేశారు. పస్రా గ్రామ పంచాయతీ ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎలక్ట్రానిక్ మీడియా, విలేకర్లందరికీ ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ టికెట్ ఆశిస్తున్నా

- **పార్టీ నాయకత్వం ఆశీర్వదిస్తే బరిలో ఉంటా...**
- **లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమే...**

**కన్నాయిగూడెం/ డిడి9వార్త మధుకర్:-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.వచ్చే నెల 3నా నామిషన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కన్నాయిగూడెం మండలంలోని మారుమూల ప్రాంతమైన ఐలాపూర్ గ్రామానికి చెందిన పీర్ల సురేష్ సర్పంచ్ బరిలో పోటీ చేస్తూ ఉన్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ జనరల్ గా అవకాశం ఉండడంతో వివిధ పార్టీలలో ఉన్న నాయకులు వారి వారి సన్నాహకాలలో ఉన్నారు. ఈ సందర్భంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన పీర్ల సురేష్ యూత్ లీడర్ బరిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ ప్రజాలకు చేసే విధానాలపై, మరియు ప్రజా సమస్యల గుర్చి, నిత్యం స్పందిస్తూ పార్టీని బలపరిచేలా ముందుకు వెలుతూ, ప్రజలకు సేవ చేస్తూ.. చురుకైన పాత్ర పోషిస్తు కాంగ్రెస్ పార్టీలో సురేష్ కు పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తే సర్పంచ్ బరిలో ఉండి, గెలిచేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను

కృషిచేస్తానని, ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఎప్పటికప్పటికి ప్రజలకు సూచిస్తూ... అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నన్ను ఆశీర్వదించి టికెట్ ఇస్తే ఇంకా బలంగా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తామని తెలిపారు.

**స్వతంత్ర అభ్యర్థిగా.....**

ఐలాపూర్ గ్రామానికి చెందిన పీర్ల సురేష్ ఒకవేళ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వని యడల సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నారు.గత సంవత్సరాల నుండి ఈ గ్రామల్లో ఉండే పలు సమస్యలను అధికారి దృష్టికి తీసుకోవడం ప్రోత్సహించామని తెలిపారు.





# సూర్యాపేటకు భారీగా కదిలిన కల్లు గీత కార్మికులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో కల్లుగీత రణభేరి బహిరంగ సభ కు 8మండలాల నుండి 1000 మంది గీత కార్మికులు హాజరు కావడం జరిగిందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జిల్లానాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య గౌడ్, గండు సదయ్య, తిర్రి సంపత్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, గడ్డం రాజమొగిలి గౌడ్ ,తాళ్లపల్లి నరేందర్ గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్ , జక్కి రాజు గౌడ్ పాల వీరస్వామి గౌడ్, గట్టు రాజు గౌడ్ తో పాటు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో కలపడంపై మండి పడ్డ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఎల్ బి నగర నవంబర్28(డి డి9 వార్త)**

“రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మాజి ఎమ్ ఎల్ ఎ మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు "రంగా రెడ్డి జిల్లా ఫర్ సేల్” అన్నట్టుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించగా...ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లాను అమ్మకానికి పెట్టినట్టుగా వ్యవహరిస్తోంది. జిల్లా అభివృద్ధి కోసం కేసీఆర్ పెద్ద కంపెనీలను తీసుకొచ్చారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం “ఫోర్త్ సిటీ” పేరుతో "ఫోర్ బ్రదర్స్" భారీ రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపి.. స్వీయ లాభం కోసం పనిచేస్తున్నారు. దేశంలోనే అత్యధిక జిడిపి కలిగిన రంగారెడ్డి జిల్లాపై రేవంత్ రెడ్డి చూపు పడింది. జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసి ప్రజలపై భారీ పన్నుల భారాన్ని మోపే ప్రయత్నం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఉనికే ప్రశ్నార్థకంగా భావించేలా ప్రభుత్వం ముందుకెళ్తోంది. మా జిల్లా ఉనికి, హక్కులు కాపాడేందుకు ఎంతదూరమైన వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం... ఎంతవరకైనా పోరాడతాం. జీహెచ్ఎంసీలో విలీనం పూర్తిగా అన్యాయం——దీనికి వ్యతిరేకంగా మిగతా పార్టీల మద్దతుతో కలిసి బలమైన పోరాటం చేస్తాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి ఆగకుండా కొనసాగేందుకు పోరాటం చేస్తాం అని హెచ్చరించారు.









# అరవింద విద్యా మందిర్ పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మార్గదర్శకాల ప్రకారం, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఏ. నాగరాజు మరియు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కే. కుమారస్వామి ఆధ్వర్యంలో శ్రీ అరవింద విద్యా మందిర హైస్కూల్‌లో ఫైర్ మాక్ డ్రిల్ మరియు ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా తహసీల్దార్ విజయ భాస్కర్, డీఈవో ఏ. సిద్ధార్థ్ రెడ్డి, అలాగే ఎన్ఎండిఏ నుండి శ్రీమతి సాంద్రా టీఎస్ హాజరయ్యారు. ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా, ఒక తరగతి గదిలో నిజమైన అగ్ని పరిస్థితిని సృష్టించి, విద్యార్థులకు అటువంటి సందర్భంలో ఎలా బయటకు రావాలి, ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఎలా సమాచారం ఇవ్వాలి, ఫైర్ డిపార్ట్‌మెంట్ వచ్చే వరకు ఎలా సురక్షితంగా విద్యార్థులను బయటికి తరలించాలి అన్న విషయాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ చేరుకున్న తరువాత, విద్యార్థులను ఎలా రక్షిస్తారు, అగ్నిని ఎలా ఆర్పుతారు అన్న విషయాలను కూడా ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించారు. తదుపరి, రిస్క్యూ మెథడ్స్ అయిన బ్లాంకెట్ మెథడ్ఫ్ర్ హ్యాండ్ మెథడ్ త్రీ హ్యాండ్ మెథడ్ టూ అండ్ మెథడ్ ఫైర్ మాన్ లిఫ్ట్ క్రాడిల్ మెథడ్ మొదలైన విధానాలను విద్యార్థులకు ప్రదర్శించి వివరించారు. అలాగే ఫైర్ క్లాసిఫికేషన్ గురించి వివరిస్తూ సాలిడ్, లిక్విడ్ మరియు గ్యాస్ ఫైర్స్ గురించి చెప్పి వాటిని ప్రాక్టికల్‌గా చూపించారు. గ్యాస్ ఫైర్ భాగంగా ఎల్పిజి సిలిండర్‌లో అగ్ని వెలిగించి, దాన్ని ఎలా ఆర్పాలి అన్నది విద్యార్థులతో చేయించారు. ఆయిల్ ఫైర్ భాగంగా పెట్రోల్‌లో వచ్చిన అగ్ని కార్బన్డయాక్సైడ్ తో ఎలా ఆర్పాలి అన్నది చూపించారు. సాలిడ్ ఫైర్ ని నీటి సహాయంతో ఎలా ఆర్పాలి అన్నది కూడా డెమో ద్వారా వివరించారు. ఇకపుడు, వాటర్ జెట్స్ ద్వారా కొన్ని విన్యాసాలు చేసి చూపించారు. ఫైర్ మాక్ డ్రిల్ మరియు హాయ్ రావేర్నెస్ ప్రోగ్రాం విజయవంతంగా పూర్తయింది.



# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలనీ కోరిన గుండేటి రాజేష్

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**

ఈరోజు పాలకుర్తి మండలం కన్నాల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూతగడ్డల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో..ముఖ్యఅతిథిగా కన్నాల గ్రామ ఇంచార్జ్ గుండేటి రాజేష్ పాల్గొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్నా వారిని గెలిపించాలని గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.కో ఇన్చార్జులు అనుమ సత్యనారాయణ దేవరపల్లి చక్రపాణి లు పాల్గొన్నా కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా తమ పేర్లు పరిశీలించాలని.అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది.బూతగడ్డల ప్రవళిక కుమార్, గౌసియా బేగం,దేవి లక్ష్మీనరసయ్య, మల్కా రామస్వామి,తొగరీ తిరుపతి. అరకల సతీష్, సింగల్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర సమ్మయ్య, మల్కా సురేందర్, తిరునహరి శ్రీనివాస్. పాల్గొన్నారు

# పస్రా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి భూక్య సుమలత – గ్రామ అభివృద్ధికి నూతన దిశ

**గోవిందరావుపేట, నవంబర్ 28, డి డి 9 వార్త**



పస్రా గ్రామపంచాయతీ రాజకీయ వేడి మరింత పెరిగింది. రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున భూక్య సుమలతను అధికారిక అభ్యర్థిగా పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఈ నిర్ణయంతో పస్రా రాజకీయ వాతావరణం కొత్త మలుపు తిరిగినట్లు స్థానిక విశ్లేషకులు అంటున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సుమలత, గ్రామంలో పలు సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై పని చేస్తున్న నాయకురాలు. తాగునీరు, అంతర్గత రహదారులు, కాలువలు, యువత ఉపాధి, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా ముందుంచి పస్రా అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఆమె వెల్లడించారు.పార్టీ శ్రేణులు సుమలత అభ్యర్థిత్వంతో ఉత్సాహంగా మారాయి. గ్రామంలో త్వరలోనే భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు మండల నాయకులు తెలిపారు.

“ఈసారి పస్రాలో ప్రజల పక్షాన నిలిచేది కాంగ్రెస్ నే” అని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించాలి

- జీవో 46 ను రద్దు చేయాలి. TRS( D) పార్టీ డిమాండ్.
- రిజర్వేషన్లు తగ్గడంపై టిఆర్ఎస్ (డి) రాష్ట్రప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్.



**డిడి9వార్త/రామగుండం నవంబర్ 28:**

పంచాయతీ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గడం చాలా దుర్మార్గమైన చర్యఅని టిఆర్ఎస్(డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని, బీసీలకు 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించే వరకు పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు విశ్రాంతి తీసుకోబోమన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరైనది కాదు అని టిఆర్ఎస్ ( డి )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన సీఎం రేవంత్ రెడ్డి అందుకు బాధ్యుడని ఆయన తెలియజేశారు. 42% రిజర్వేషన్లు అంటూ బీసీలను మోసగించిన సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని టిఆర్ఎస్ (డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తెలియజేశారు. కులగనన పేరిట 160 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని ధ్వజమెత్తారు. పార్టీలతో సంబంధం లేని పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు ఎలా రిజర్వేషన్లు ఇస్తారని తోడేటి శంకర్ గౌడ్ ప్రశ్నించారు.తెలంగాణలో బీసీలు జనాభాలో 5056 శాతం ఉన్న, జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు తక్కువే. ఇది రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయనడానికిస్పష్టమైన నిదర్శనం,కర్ణాటకలో లింగాయత్, వొక్కలిగలు. తమిళనాడులో దేవర్, వన్నియర్, గౌండర్ లాంటి బీసీ వర్గాలు, బీహార్ లో యాదవులు, కుర్మీలు జనరల్ సీట్లలోని రాజకీయాధిపత్యం సాధించారు. ఈ రాష్ట్రాల్లో బీసీలు రిజర్వేషన్ను కనీస హామీగా మాత్రమే తీసుకొని జనరల్ సీట్లలో పోటీ చేసి గెలిచారు. ఇది చట్టసభల్లోనే కాదు, తెలంగాణలో నేటి నుంచి జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలలో కూడా ఎందుకు అమలు చేయకూడదుఅని బీసీలు ఆలోచించాలి అని అని టిఆర్ఎస్ ( డి )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తెలియజేశారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- డిసెంబర్ 29న తెప్పోత్సవం,
- 30న ముక్కోటి ఏకాదశి నేపథ్యంలో అధికారులకు కీలక ఆదేశాలు
- భక్తులకు సులభ దర్శనం అందించడమే ప్రధానం.
- రెస్టింగ్ పాయింట్లు, మెడికల్ క్యాంపులు వంటి వాటిలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదు
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి.



**భద్రాచలం నవంబర్ 28 ( డిడి9 వార్త )**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 29న నిర్వహించు తెప్పోత్సవం, 30న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్‌లు, భక్తుల కోసం సెక్టార్ వైజ్ ఏర్పాట్లు వంటి అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం ప్రాంతంలో క్యూ లైన్‌ల ఏర్పాటు, భక్తుల ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, భద్రతా బలగాల మోహరింపు, త్రాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి చేరుకునే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు పూర్తిస్థాయిలో, నిర్లక్ష్యం లేకుండా చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని, వైద్య విభాగం 24 గంటలు అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

ఉత్తర ద్వారం వద్ద బారికేడింగ్, క్యూ లైన్ కవర్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సమాచార ప్యానెల్స్ ఏర్పాటు వంటి పనుల పురోగతిని ఇంజినీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భద్రతా పరంగా పోలీసు విభాగం, దేవస్థానం విజిలెన్స్, శానిటరీ సిబ్బంది అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పని చేయాలని ఆయన సూచించారు.

భక్తులకు సులభ దర్శనం అందించడం ప్రధానం కావడంతో రెస్టింగ్ పాయింట్లు, మెడికల్ క్యాంపులు వంటి ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే సమయాల్లో అదనపు వాలంటీర్లు, సిబ్బంది మోహరించాలని సూచించారు.

దేవస్థానం పరిసరాల్లో స్వచ్ఛత, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు కూడా కీలకమని పేర్కొంటూ, పంచాయతీ శాఖతో దేవస్థానం అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం రోజువారీ పురోగతి నివేదికను సమర్పించి, నిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.

ఎటువంటి విభాగం నిర్లక్ష్యం చూపకూడదని హెచ్చరిస్తూ, భక్తుల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని మొత్తం ఏర్పాట్లను అత్యుత్తమంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదర్ రావు, ఇంజినీరింగ్ విభాగం ఈఈ వి. రవీంద్రనాథ్, ఏఈఓలు శ్రవణ్ కుమార్, భవానీ, రామకృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకులపై పెట్టిన ఎస్సీఎస్టీ కేసు కొట్టివేత

- బాధితుల పక్షాన కోర్టులో వాదించిన ప్రముఖ న్యాయవాది ఏడునూతల శ్రీనివాసరావు



**బోనకల్,నవంబర్ 28 (డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు తమ్మరపు లక్ష్మణ్, వల్లంకొండ సురేష్,దొంతబోయిన సైదేశ్వరరావు,నల్లమోతు నాగేశ్వరరావు,షేక్ హుస్సేన్ లపై నాటి సర్పంచ్ పంచాయతీ ట్రాక్టర్ ను తప్పుడు పనులకు వినియోగిస్తూ.. ప్రశ్నించిన వారిపై అక్రమంగా ఎస్సీఎస్టీ కేసు పెట్టారు.ఇట్టి కేసును శుక్రవారం ఖమ్మం 3వ అదనపు జిల్లా జడ్జి విచారించి కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.ఈ సందర్భంగా గోవిందపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు కోర్టులో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కేసును బాధితుల పక్షాన ప్రముఖ న్యాయవాది ఏడునూతల శ్రీనివాసరావు వాదించి కేసును గెలిపించారు.

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ ఉద్యమ చరిత్రలో అతి ముఖ్యమైన స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధమై ఆమరణ నిరాహార దీక్షకు పునుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన ప్రకటనను విడుదల చేసే దాకా దీక్షను విరమించకుండా ప్రాణంగా ఫణంగా పెట్టిన రోజున పురస్కరించుకొని రేపు ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామనీ టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇన్చార్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉద్యమకారులు మేధావులు, విద్యార్థి నాయకులు యువకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని మరోసారి ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ మరింత ముందుకు సాగాలని అన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

- స్థానిక ఎన్నికల పై ప్రత్యేక నిఘా ఉంటుంది
- ఎస్సై పొదిలి వెంకన్న

**బోనకల్,నవంబరు 28,(డీడీ9 వార్త):**

సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు,రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శుక్రవారం ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు.ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు,వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సాప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం,షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు.ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే,ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.అనుచిత పోస్ట్లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని,వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని ఎస్సై వెంకన్న తెలిపారు.

# రెండో రోజు ఊపందుకున్న నామినేషన్ ప్రక్రియ

- సర్పంచ్ అభ్యర్థులకు 30 మంది,వార్డు స్థానాలకు 63 మంది నామినేషన్ లు
- నామినేషన్లకు నేడే చివరి గడువు

**బోనకల్,నవంబరు 28,(డిడీ9 వార్త):**

మండలంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ జోరందుకున్నది. తొలి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. తొలిరోజు నామమాత్రంగా జరిగిన నామినేషన్ ప్రక్రియ రెండో రోజు జోరుగా ఊపందుకుంది, తొలి విడతలో మండల వ్యాప్తంగా 22 గ్రామ సర్పంచ్, 210వార్డు సభ్యుల ఎన్నుకునేందుకు అధికారులు నామినేషన్ ప్రక్రియ నిర్వహిస్తుండగా,తొలి రోజు సర్పంచ్,వార్డులకు తక్కువ నామినేషన్లు దాఖలయ్యాయి. 28న సాయంత్రం 5గంటల వరకు సర్పంచ్ అభ్యర్థులకు 30 మంది, వార్డు సభ్యులకు 63 మంది నామినేషన్లు సమర్పించారు, 29వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగు ఉండగా, 30న పరిశీలన, అదే రోజు సాయంత్రం 5గంటలకు చెల్లుబాటైన నామినేషన్ల(అభ్యర్థుల) వివరాలు ప్రకటిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు 3వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు అవకాశం ఉంది. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత బరిలో నిలిచి అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 11న ఉదయం 7నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. ఆ తర్వాత 2గంటల నుంచి ఓట్లు లెక్కించి అదేరోజు ఫలితాలను ప్రకటిస్తారు.ఉప సర్పంచ్ను సైతం అదే రోజు ఎన్నుకుంటారు.




# కలకోట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పైడిపల్లి అనిత నామినేషన్

- పెద్ద ఎత్తున కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

**బోనకల్,నవంబరు 28,(డిడీ9 వార్త):**

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ రాజకీయ రంగులతో కదిలిపోయింది కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాలు,యువత,పెద్దలు అందరూ ఒకే శబ్దంగా జెండాలను ఊపుతూ అనిత కిషోర్కు అండగా నిలిచారు.కలకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అభ్యర్థిగా పైడిపల్లి అనిత కిషోర్ గురువారం అధికారికంగా నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మహిళా నేతృత్వానికి తమ మద్దతు వ్యక్తం చేశారు.

అనిత కిషోర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, మహిళా సాధికారత, యువత కోసం ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుంటానని తెలిపారు. కలకోటను సేవాభావంతో ముందుకు నడిపేందుకు వచ్చిన ఈ అవకాశం గ్రామం మొత్తం సహకారంతో అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని ఆమె అన్నారు.

పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఆమెతో కలిసి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో రాత్రివేళ నామినేషన్ హడావుడి... ప్రజల్లో రాజకీయ చర్చలు జోరుగా..

- స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత..
- రాత్రివేళల్లోనే చర్చలు, రాజీలు, సర్దుబాట్లు జరుగుతూ ఆఖరి నిమిషం నిర్ణయాలు వెలువడుతున్నాయి.

**పినపాక/ నవంబర్. 28 నియోజకవర్గ ఇన్చార్జ్ ( డి డి 9 వార్త)**




గ్రామపంచాయతీల్లో రాజకీయ వేడి పెరిగిపోయిందన్నారు. ముఖ్యంగా నామినేషన్ దాఖలు చివరి రోజు చేరువ కావడంతో పగలు-రాత్రి తేడా లేకుండా నాయకులు, పార్టీ కార్యకర్తలు తీవ్ర హడావుడి చేస్తున్నారు. రాత్రి వేళల్లోనే అభ్యర్థులను ఎంపిక చేసి బరిలో దించాలని ఉన్న ఒత్తిడితో పలు గ్రామాల్లో పార్టీ సమావేశాలు తెల్లవారుజాము వరకు కొన సాగుతున్నాయి. దీనిపై ప్రజల మధ్య కూడా విస్తృతంగా రాజకీయ చర్చలు వినిపిస్తున్నాయి.

ప్రజల నుడి ప్రకారం—రాత్రి ఆలస్యమైన సమయాల్లోనే నాయకులు తమ వర్గాలకు చెందిన కార్యకర్తలను ఇళ్లకు వెళ్లి పిలిపించుకోవడం, ఎవరు బలమైన అభ్యర్థి? ఎవరి ద్వారా గెలుపు ఖాయం? అనే అంశాలపై వాదోపవాదాలు చేయడం సాధారణం అయింది. చాలా చోట్ల ఒక్క అభ్యర్థిపై ఏకాభిప్రాయం లేకపోవడంతో రాత్రివేళల్లోనే చర్చలు, రాజీలు, సర్దుబాట్లు జరుగుతూ ఆఖరి నిమిషం నిర్ణయాలు వెలువడుతున్నాయి.

అభ్యర్థుల ఎంపికలో పెద్దలు, స్థానిక నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నారు. సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవుల కోసం పలువురు తహతహలాడుతుండడంతో పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కష్టతరం అవుతోంది. దీనితో కొందరు నేతలు అభ్యర్థులను చివరి క్షణంలోనే నిర్ణయించి నామినేషన్ వేయాలని ఆదేశిస్తున్నారని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. పత్రాలు సిద్ధం చేయడం, ప్రతినిధులను ఎంచుకోవడం, అవసరమైన ధ్రువపత్రాలు సేకరించడం వంటి ప్రక్రియలు కూడా రాత్రివేళల్లోనే పూర్తి చేస్తున్నారు.

మరోవైపు గ్రామాల్లో ప్రజలు కూడా ఆసక్తితో ఈ పరిణామాలను గమనిస్తున్నారు. ఎవరు పోటీ చేస్తారు? ఎవరు తప్పుకున్నారు? పార్టీలు ఎవరికి టికెట్ ఇచ్చాయి? అన్న చర్చలు చెరువుల గట్టుల నుంచి చాయ్ దుకాణాల వరకు కొనసాగుతున్నాయి. రాత్రివేళల్లో నాయకులు తిరుగుతుండడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత రగులుతోంది. నామినేషన్లు ముగిసే సరికి అసలు పోటీ రంగం ఎలా ఉండబోతోందన్న ఉత్కంఠ ప్రతి ఇంట్లో కనిపిస్తోంది....

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో న్యాయం జరిగిందా? అన్యాయమేనా? — నిపుణుల ప్రశ్న...**

గత కొద్ది రోజులుగా గ్రామాల్లో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లోనూ, నిపుణుల్లోనూ అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా న్యాయం జరిగిందా? లేక అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడిందా? అనే ప్రశ్న ఇప్పుడు రాజకీయ చర్చల కేంద్రబిందువైంది. అభ్యర్థుల ఎంపిక నుండి నామినేషన్ దాఖలు వరకు జరిగిన పరిణామాలు ఈ ప్రశ్నను మరింత ఉత్కంఠతో నిలిపాయి.

**నిపుణుల అభిప్రాయం ప్రకారం —**

చాలా చోట్ల ప్రజాభిప్రాయం కన్నా పార్టీ అభిప్రాయానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారని వారు పేర్కొంటున్నారు. గ్రామాల్లో నిజంగా ప్రజలకు చేరువైన, వారితో కలిసి పనిచేసిన వ్యక్తులను పక్కనబెట్టి, వర్గపోరు, రాజకీయ ఒత్తిళ్లు, నాయకుల అంతర్గత సమీకరణాల ప్రభావంతో టికెట్లు ఇవ్వడం జరిగింది. అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధమై, ప్రజల ఆకాంక్షలను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నారు.

అదేవిధంగా, రిజర్వేషన్ల అమలు, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియ, నామినేషన్ పరిశీలనలో పారదర్శకత వంటి అంశాల్లో కూడా కొంత అస్పష్టత ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజలు నమ్మే విధంగా స్పష్టమైన విధానాలతో ఎన్నికల ప్రక్రియ కొనసాగకపోతే, అన్యాయం జరిగిందన్న భావన బలపడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచాలంటే అభ్యర్థుల ఎంపిక నుంచి ఫలితాల దాకా పారదర్శకత అవసరమని, అప్పుడు మాత్రమే నిజమైన న్యాయం జరిగిందని చెప్పగలమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో...సర్పంచుల పనితీరును బట్టి ఎన్నికలు వెయ్యాల్సిన అవసరం ఉందంటున్న ప్రజలు.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో ఓటర్లలో ఓ కొత్త చైతన్యం కనిపిస్తోంది. గతంలో ఎవరు సర్పంచ్గా ఎలా పని చేశారు ..? గ్రామానికి ఏ మేరకు సేవ చేశారు. ? అభివృద్ధి పనులను ఎంతవరకు ముందుకు తీసుకెళ్లారు. ? అనే అంశాలు ఇప్పుడు ప్రజలలో ముఖ్య చర్చలుగా మారాయి. పంచాయతీ నాయకుల గత పనితీరును బట్టి ఈసారి ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గత సర్పంచుల వల్ల నిర్లక్ష్యం, వర్గపోరు, అభివృద్ధి నిధుల వినియోగంపై సందేహాలు, ప్రజలపై ఆగ్రహం ,ప్రజల అభ్యర్థనలు పట్టించుకోకపోవడం, వంటి ఆరోపణలు వినిపించాయి. ఈ అనుభవాలతో ప్రజలు మరింత అప్రమత్తమై, అభ్యర్థుల వ్యక్తిగత నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత పనితీరును ప్రధానంగా పరిగణిస్తున్నారు. ఎవరు నిజంగా గ్రామం కోసం పనిచేసే నాయకులు. ? ఎవరు ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తారు. ? అనే విషయాలను ఓటర్లు పరిశీలిస్తున్నమని ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ప్రజల అభిప్రాయం ప్రకారం — ఈసారి అభ్యర్థి ఏ పార్టీకి చెందినవారు అయినా అన్నది కంటే, వారు గ్రామానికి ఎంతమేర సేవ చేయగలరు? పారదర్శక పాలన అందిస్తారా? ప్రజల సమస్యలను నిజాయితీగా పరిష్కరిస్తారా? అనేవే నిర్ణయాత్మక అంశాలు కావాలి. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమం ప్రాధాన్యంగా చూసే నాయకులను ఎన్నుకోవాలంటే గత అనుభవాలను పరిశీలించడం తప్పనిసరి అని ప్రజలు సూచిస్తున్నారు...

# వేస్ట్ వస్తువులతో ఆదాయాన్ని సంపాదించాలి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. విద్యాసాగర్

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా పరిధిలో 28 వ తేదీన బాలికల ఉన్నత పాఠశాల ములుగు నందు "వేస్ట్ టూ వెల్" ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి సుమారుగా 30 పాఠశాలలు వేస్ట్ పదార్థాలతో పనికి వచ్చే, అలంకరణంగా ఉపయోగపడే , ఇంటిలో అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బోస్కే విద్యాసాగర్ మాట్లాడుతూ మన పరిసరాలలో ఇంట్లో ఏర్పడే చెత్త నుండి వేస్ట్ నుండి ఉపయోగకరమైనటువంటి వస్తువులను తయారు చేసే, పర్యావరణాన్ని కాపాడాలని, పొల్యూషన్ ను తగ్గించి వేస్ట్ నుండి ఆదాయాన్ని సంపాదించవచ్చునని తెలిపారు ఈ ఎగ్జిబిషన్లో మొదటి బహుమతి బందారుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిగా పస్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతిగా ములుగు మైనారిటీ స్కూల్ విద్యార్థులు నగదు బహుమతులను పొందటం జరిగింది.



వీటితో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులను కేజీబీవీ తాడ్వాయి, జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి మరియు సాధన పాఠశాల విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు టీ పుష్ప, ఎఫ్ పి ఎస్ టి ములుగు జిల్లా అధ్యక్షులు సిరప సతీష్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లాటరీ నిర్వాహకుడిపై కేసు నమోదు

- డిడి 9 వరుస కథనాల ఎఫెక్ట్







**కాళేశ్వరం నవంబర్ 28 (డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కేంద్రం గా నడిచే ఎస్ ఎస్ ఆర్ లాడ్జి యజమాని తన లాడ్జి ని విక్రయించేందుకు, అనుమతులు లేకుండా లక్కీ లాటరీ నిర్వహిస్తుండగా డిడి 9 వార్త లో " ఖాకీ కనుకప్పి " "తగ్గేదేలే " శీర్షికలతో వరుస కథనా లు ప్రచురించడం తో స్పందించిన పోలీసులు లాటరీ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.కాళేశ్వరం లో లాటరీ పద్ధతి లో 2500 టోకెన్ లతో 5001 రూపాయిలకు ఒక టోకెన్ అమ్మేందుకు మొదలు పెట్టాడు. డి డి 9 వార్త కథనం తో రంగం లోకి దిగిన పోలీస్ లు విచారణ మొదలు పెట్టి అన్ని బుక్ లు తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. లాటరీ టోకెన్ లు ఏంతమందికి అమ్మి నారు. ఎవరెవరు ఏజెంట్ లుగా ఉండి ఎంత మందికి అమ్మి, ఎన్ని రూపాయలు జమచేశారు, అనే కోణం లో విచారణ చేస్తున్నట్టు,. త్వరలోనే లాటరీ తో సంబంధం ఉండే అందరి పై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# దీక్షా దివాస్ కార్యక్రమానికి స్వాగతం..

- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా...



**మణుగూరు.నవంబర్28, (డి డి 9వార్త)**

దశాబ్దంన్నర క్రితం ఆనాటి టి ఆర్ ఎస్ పార్టీ నేటి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 29 . 11.2009 న "తెలంగాణ వచ్చాడో కె సి ఆర్ చచ్చుడో" అనే గొప్ప త్యాగ నిరతి తో తలపెట్టిన కార్యక్రమమే "దీక్షా దివాస్" రేపు అనగా 29.11.2025 న ఉదయం 9గంటల నుండి కొత్తగూడెం లోని జిల్లా పార్టీ కార్యాలయం నందు దీక్షా దివాస్ కార్యక్రమం జరుగుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు తెలిపారు. జిల్లా లో స్థానిక ఎన్నికలు మొదటి విడత లో జరిగే మండలాల వారు మినహాయించి, రెండవ విడత, మూడవ విడతలలో ఎన్నికలు జరిగే మండలాల వారు ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. జిల్లా లోని మాజీ శాసన సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ జడ్పీటిసి లు, మాజీ ఎంపీటీసి లు, పి ఏ సి ఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, విద్యార్థి,యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**




కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐ జె యూ,అనుబంధ టీ యూ డబ్ల్యూ జె,జిల్లా అధ్యక్షులు ఏం.వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం, శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ,కే.చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా,కే ఎస్,వాసు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, రాజ్ కుమార్, జియో శ్రీనివాస్, సురభి శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు 135వ ఘన నివాళి

**డిడి9వార్త /పెద్దపల్లి నవంబర్ 28:**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం లోని గౌతమబుద్ధ ఫంక్షన్ హాల్ లో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 135వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన 1827 ఏప్రిల్ 11న ప్రస్తుత పశ్చిమ మహారాష్ట్రలో జన్మించారని ఈయన పూర్తి పేరు మహాత్మ జ్యోతిరావు పూలే, అణిచి వేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారికి సాధికారత కల్పించడంలో ఎంతో కృషి చేసిన సామాజిక సంఘ సంస్కర్త విద్యావేత్త పూలే అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేశాడని ఈ సందర్భంగా అన్నారు. ఆది నుంచి కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూనే మహిళా విద్య కోసం ఎనలేని కృషి చేశాడని స్త్రీలు సమానత్వం పొందాలంటే విద్య తప్పని సరని విశ్వసించి 1948వ సంవత్సరములో పూణేలో బాలికల కోసం తొలిసారిగా పాఠశాలను స్థాపించారని ఇలా దేశ వ్యాప్తంగా మొత్తం 140 పాఠశాలను ప్రారంభించారని పూలే దంపతులు బాల్య వివాహాలకు ప్రతికూలంగా ఉంటూనే వితంతు పునర్వివాహానికి మద్దతుగా నిలిచిన ఘనత వారిదేనని ఈ సందర్భంగా బొల్లి స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర నాయకులు ధార మధు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కాంపల్లి రాజేశం, టి జి పి ఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం, దళిత సంఘ నాయకులు ఇరుగురాల రాజనర్సు, సిలుముల రాజమల్లయ్య, దూడ లచ్చయ్య, బహుజన నాయకులు గుండా గంగయ్య, మదన్మోహన్, రామగిరి లింగయ్య, ఉప్పులేటి రాజేశం, కాంపల్లి సతీష్, గాజుల నర్సయ్య పాల్గొన్నారు.



# నామినేషన్స్ లో బ్యాంకు ఖాతా సమస్య

- ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో తలెత్తిన బ్యాంకు ఖాతా సమస్యని తక్షణమే జిల్లా కలెక్టర్ పరిష్కరించాలి
- స్థానిక ఎంపీడీఓ, ఎన్నికల అధికారులు మాకు సంబంధం లేదు అనడం సరి కాదు: కొండా చరణ్




**చర్ల, నవంబర్ 28(డిడి 9 వార్త)**

బీఎస్పీ పార్టీ కార్యాలయం చర్లలో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్లు వేసే సందర్భంలో నామినేషన్ పత్రానికి జతపరచవలసిన బ్యాంక్ ఖాతా ప్రక్రియ సమస్యాత్మకంగా మారిందని దందరగోళంగా తయారైందని అన్నారు. ఎన్నికల అధికారులు నూతన బ్యాంక్ అకౌంటు కచ్చితంగా జత పరచాలని చెబుతుండగా బ్యాంకు మేనేజర్లు ఒకసారి గతంలో బ్యాంక్ ఖాతా ఉంటే నూతన బ్యాంక్ ఖాతా ఇవ్వడం కుదరదని చెబుతున్నారని దీని కారణంగా బ్యాంక్ ఖాతా ని తీసుకోలేని పరిస్థితిలో పోటీ దారులు ఉన్నారని అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటని స్థానిక ఎన్నికల అధికారులను, ఎంపీడీవోను అడగగా మాకేం సంబంధం లేదని చెబుతున్నారని, అధికారులే మాకేం తెలియదని సమాధానం చెప్పడం సరైనది కాదని తక్షణమే ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి బ్యాంకు ఖాతాల సమస్యను పరిష్కరించాలని బ్యాంకు మేనేజర్లతో మాట్లాడాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పడిగల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కోశాధికారి ఎస్కే జహీరుద్దీన్ భాష, పార్టీ ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తి, సీనియర్ నాయకులు గుర్రాల దుర్గ భవాని,కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం త్రివేణి స్కూల్ విద్యార్థికి అండర్14 జిల్లా క్రికెట్ జట్టులో చోటు

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపికైన మడిపల్లి నిపున్**



**భద్రాచలం, నవంబర్ 28 (డిడి9 వార్త)**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్14 క్రికెట్ జట్టు ఎంపికల్లో భద్రాచలం త్రివేణి స్కూల్ విద్యార్థి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎంపిక ప్రక్రియకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలు మూలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. త్రివేణి స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న మడిపల్లి నిపున్ అద్భుత ప్రదర్శనతో అండర్14 జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

జిల్లా జట్టుకు నిపున్ ఎంపిక కావడంపై కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అతన్ని ఘనంగా అభినందించారు. విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కాగా, తదుపరి జిల్లా స్థాయి పోటీల వేదిక, తేదీలను త్వరలోనే తెలియజేస్తామని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.





# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**భూ పాలపల్లి నవంబర్ 28 ( డిడి 9 వార్త )**

పంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పి సంకీర్త్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను శుక్రవారం నాడు ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి-భద్రతలపై కఠిన పర్యవేక్షణ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల సందర్భంలో ఈరోజు ఆయన గణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, గణపురం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది తో మాట్లాడిన ఆయన ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతి యుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛిత పరిణామాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు భరోసా కల్పించే వాతావరణం సృష్టించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని స్పష్టంచేశారు. ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని, ఎన్నికల ప్రక్రియను భంగపరచే ప్రయత్నం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్ మరియు క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి కేసులు నమోదు చేయాలి..

- **డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు..**
- **ఆదివాసీ మహిళల పైన హత్యా యత్నానికి పాల్పడ్డ గిరిజనేతరుల పైన కేసులు పెట్టాలి..**
- **ఆదివాసీల పై దాడులకు పాల్పడుతూ ఉంటే మౌనం వహిస్తున్న అధికారులు..**
- **చట్ట బద్ధమైన హక్కును కాలరాస్తే ఉపేక్షించేది లేదు..**




**నవంబర్ 28 డిడి9 వార్త వెంకటాపురం.**

రాజకీయ పార్టీలు ఆదివాసీల పక్షాన నిలబడాలి.. షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీల పై గిరిజనేతరుల దాడులు రోజు రోజు కి పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. అబ్బాయి గూడెం ఇసుక క్వారీ పెసా చట్ట నిబంధనలకు లోబడి జరుగుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశపూర్వకంగా పనులకు అడ్డుపడుతూ అడిగిన ఆదివాసీ మహిళల పైన గత వారం రోజులుగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ఉంటే వారి పై చర్యలు కరువయ్యాయని మండిపడ్డారు. శుక్రవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాడికి గురైన ఆదివాసీ మహిళలు కొర్స జ్యోతి, మునికాంత, ముర్రం వెనకటరమణ, సున్నం కుమారి, నాగమణి లను పరామర్శించారు. అనంతరం ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచందర్, ఉయిక శంకర్, పర్శిక సతీష్, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం 1/3 మెజారిటీ తో గ్రామసభ ఆమోదం పొంది స్వయం ఉపాధి పొందుతూ ఉంటే అర్హత లేని గిరిజనేతరులు భౌతిక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు పంచబడ్డాయి అన్నారు. ఎవరి హక్కులు వారు అనుభవించడం న్యాయం అన్నారు. ముని కాంత అనే ఆదివాసీ మహిళను బండరాయి తో కొట్టి చంపుతా అని వెంటాడడం పైన ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు గిరిజన చట్టాలను లెక్క చేయకుండా గిరిజనేతరుల పక్షాన ఉండి ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు గిరిజనేతరులను రెచ్చగొట్టి క్వారీ నిర్వహణ పనులను జరుగకుండా అడ్డుపడాలని, అడ్డువస్తే దాడులు చేయాలనీ ప్రేరేపిస్తూ కుట్ర చేస్తున్నట్టు తెలిపారు. అబ్బాయిగూడెం క్వారీని నడవకుండా ఆపితే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. క్వారికి, సొసైటీ మహిళలకు పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దాడులకు గురైన ఆదివాసీ మహిళలకు ఆదివాసీ చట్టాలకు అండగా ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి పై కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. ఇదే అంశం పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ని కలుస్తామని ఆదివాసీ సంఘాలు వెల్లడించాయి. ఆదివాసీ మహిళల పైన దాడులు చేసి, చట్ట బద్దంగా ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులకు ఆటంకం కలిగించిన వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ జిల్లా ఎస్పీ ని కోరినారు. నల్లకుంట పల్లి, ముర్రవానిగూడెం రెవిన్యూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులు పెట్టి, ఆ భూములను వెనక్కి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినారు...అనంతరం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు లకు ఘటన పై ఫిర్యాదు చేసారు. నాయకులు తాటి లక్ష్మణ్, ముర్రం రాజేష్ ముర్రవానిగూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

# సర్పంచ్ గ మొట్టమొదటి నామినేషన్ వేసిన ఇండ్ల కృష్ణవేణి

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 28:**

సీతంపేట గ్రామపంచాయతీ లో సర్పంచ్ అభ్యర్తిగా కాంగ్రెస్ కార్యకర్త ఇండ్ల కృష్ణవేణి (సది) మరియు వార్డు మెంబెర్ గ పులిపాక సునీతలు నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది. ఇండ్ల కృష్ణవేణి సది వీరు గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీలో కొనసాగుతూ సేవే మార్గంగా నమ్ముకున్న కార్యకర్తలకు కాపాడుకుంటూ పార్టీలో కొనసాగుతున్నారు, ఇటువంటి కార్యకర్తలు నామినేషన్ వేయడంపై ఉరిలోని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు. ఇట్టి నామినేషన్ దఖాలు చేయడానికి తాజా మాజీ సర్పంచ్ పులిపాక నగేష్, రావుల రాజకుమార్, మామిడి రామయ్య, పులిపాక శ్రీనివాస్,రావుల రాజయ్య,ఇదునూరి మల్లయ్య,మామిడి వినోద్, రావుల మల్లయ్య,గంగుల రాజయ్య.మరో 50మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక

- **బిఆర్ఎస్ అభ్యర్థిగా బీరెల్లి స్వప్న మనోజ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీరెల్లి మనోజ్ స్వప్న టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి మనోజ్ స్వప్నలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా టిఆర్ఎస్ పార్టీ నుండి స్వప్నను సర్పంచ్ అభ్యర్థిగా నిలుపుతున్నట్లుగా తెలిసింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తండ రమేష్, అంతటి రాము, గట్టు రమా కుమారస్వామి, ముడిగ రాజ్ కుమార్, చంద్రగిరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం అభివృద్దే కూటమి ఏజెండా

- "మన గ్రామ అభివృద్ధి, మన పరిపాలన" అనే నినాదం తో ముందుకెళ్తాం.
- భద్రాచలం పంచాయతీలో నిధుల అవినీతిపై విచారణ జరిపిస్తాం
- తొమ్మిదేళ్ల కాలంలో అభివృద్ధి అంటే కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది
- భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ కూటమి పక్షాల వెల్లడి

**భద్రాచలం, నవంబర్ 28 ( డిడి9 వార్త )**

భద్రాచలం గ్రామ పంచాయతీలో అనేక ఏళ్లుగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరపడంతో పాటు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన అభివృద్ధి పనులను పట్టణమంతా విస్తరిస్తామని బీఆర్ఎస్ సీపీఎం, గోండ్వాన దండకారణ్య సమితి నాయకులు మానె రామకృష్ణ, ఏజే రమేష్, గుండు శరత్‌బాబులు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కూటమి సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భద్రాచలం అభివృద్ధి కోసమే తాము కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తున్నామని, తాము నిర్దేశించుకున్న ఏజెండాలోని అభివృద్ధి పనులను తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌళిక సమస్యల పరిష్కారం, పట్టణంలో విద్యుద్దీకరణ సమస్యలపై మరింత దృష్టిసారిస్తామన్నారు. అలాగే గోదావరి స్లూయిస్ల సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. మన గ్రామ అభివృద్ధి, మన పరిపాలన నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని, ప్రజా సమస్యలపై పోరాడే పార్టీలతో పెట్టుకున్నామని వివరించారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలం రామాలయంకు సంబందించి అభివృద్ది పనులు ముందుకు సాగడం లేదని, పట్టణంలో రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అని శిలాఫలాలు ఏర్పాటు చేసారు తప్ప అభివృద్ధి పనులకు నిధులివ్వలేదన్నారు. మా కూటమి ఏర్పడితే ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని విధాల చేరువయ్యేందుకే తాము కూటమిగా ఏర్పడి స్థానికలకు వెళ్తున్నామని, భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాయలంలో అవినీతి పేరుకుపోతోందని దానిని అరికట్టాలంటే కూటమి పాలకవర్గం ఏర్పడాలని కోరారు. ప్రజలంతా తమ కూటమి సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు కోటగిరి ప్రబోద్‌కుమార్, ఆకోజు సునీల్, గడ్డం స్వామి, ఎంబి నర్సారెడ్డి , ప్రదీప్ పాల్గొన్నారు.






# సైబర్ మోసానికి రూ. కోటిన్నర టోకరా

- ఫేస్‌బుక్ 'స్నేహం'తో భద్రాద్రి వాసికి భారీ నష్టం...
- అధిక లాభాల ఆశతో నిండా మునిగిన బాధితుడు
- భద్రాద్రి వాసికి చేదు అనుభవం
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి




**భద్రాచలం నవంబర్ 28 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసగాళ్ల చేతిలో సుమారు రూ. కోటిన్నర మేర మోసపోయిన తాజా ఉదంతం కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**వివరాల్లోకి వెళ్తే....**

మూడు నెలల క్రితం భద్రాచలం వాసికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఒక మహిళ, తాను finaltogloball.com లింక్‌లో వ్యాపారం చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నానని నమ్మబలికింది. బాధితుడిని కూడా ఆ లింక్‌లో వ్యాపారం చేయమని కోరింది. మొదటగా, ఆమె సూచన మేరకు రూ. 50 వేలు పెట్టుబడి పెట్టగా, అతనికి దాదాపు రూ. 15 వేలు లాభం చూపించారు. దీంతో మరింతగా నమ్మిన బాధితుడు, తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని ఆశపడి, పలు దఫాలుగా రూ. 32 లక్షలు పెట్టుబడి పెట్టాడు. కొన్ని రోజుల తర్వాత, అతని ట్రేడింగ్ ఖాతాలో రూ. 2 కోట్ల, 40 లక్షల, 80 వేల 760 ఉన్నట్లు ఆ మహిళ చూపించింది.

**విత్‌డ్రా చేయబోగా.... బయటపడ్డ ఘరానా మోసం**

బాధితుడు డబ్బును విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించగా, ఆ డబ్బును భారతీయ కరెన్సీలోకి మార్చుకోవడానికి, ప్రాసెసింగ్ ఛార్జీలు, పన్నుల కింద రూ. కోటి, 16 లక్షల, 79 వేలు ఖర్చవుతాయని ఆ మహిళ చెప్పింది. దీనిని నమ్మిన బాధితుడు ఆమె చెప్పిన ఖాతా నంబర్లకు పలు దఫాలుగా మొత్తం రూ. కోటి, 48 లక్షల 79 వేలు పంపాడు. ఆ తర్వాత, తనకు అందవలసిన డబ్బు గురించి అడిగినప్పుడు, ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ స్పందించలేదు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు.

సత్వర స్పందనతో కొంత ఉపశమనం సైబర్ క్రైమ్ బృందం తక్షణమే స్పందించి, బాధితుడు పంపిన వివిధ ఖాతాల నుండి సుమారు రూ. 7 లక్షల, 58 వేలును నిలిపివేసింది. అయితే, బాధితుడు పోలీసులను లేదా సైబర్ క్రైమ్ బృందాన్ని ముందుగానే సంప్రదించి ఉంటే, మరింత ఎక్కువ మొత్తంలో డబ్బును నిలిపివేసి ఉండేవారమని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

ఈ నెల 27 గురువారం నాడు బాధితుడి ఫిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోంది.

**ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి**

ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఏఎస్పీ, ప్రజలు సైబర్ నేరాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ ట్రేడింగ్/షేర్ మార్కెట్లు, లోన్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్, నకిలీ యాప్‌లు, KYC అప్‌డేట్‌లు వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

పెట్టుబడులు పెట్టే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి.

వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులలో తెలియని వ్యక్తులు పోస్ట్ చేసే స్క్రీన్‌షాట్‌లు, ప్రకటనలకు స్పందించి మోసపోవద్దు. "డబ్బు సులభంగా లభిస్తోందంటే, దాని వెనుక మోసం దాగుంది" అనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి.

సైబర్ నేరాల ఉచ్చులో పడితే, వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ద్వారా గానీ, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేయాలని, తద్వారా బాధితులకు సకాలంలో న్యాయం చేసే వీలుంటుందని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు.



## బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

లక్ష్మీదేవిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సంస్థల సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నోజు సూర్యనారాయణ బి.ఆర్.ఎస్ పార్టీలో ఉన్నటువంటి ముఖ్య నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నోజు సూర్యనారాయణ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని,పార్టీ గెలుపుకై పాటుపడాలని మరియు చిత్తశుద్ధి,నిబద్ధతతో ముందుకు నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్, మాజీ ఎంపీటీసీలు బానోత్ భాస్కర్ మరియు పత్రి దశరథం, అలాగే గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## భద్రాచలం సర్పంచ్ బరిలో బీజేపీటీడీపీజనసేన కూటమి బలపరిచిన జానవత్ హరిచంద్ర నాయక్

- నేడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**భద్రాచలం, నవంబర్ 28 (డిడి9 వార్త):**

భద్రాచలం మేజర్ పంచాయతీ ఎన్నికల రణరంగంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), తెలుగుదేశం పార్టీ (టీడీపీ), మరియు జనసేన పార్టీల కూటమి తమ ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించింది. పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్‌లో విశేష సేవలందించిన జానవత్ హరిచంద్ర నాయక్ కూటమి అభ్యర్థిగా ఖరారు చేశారు.

శుక్రవారం భద్రాచలంలోని దత్త రెసిడెన్సీలో శుక్రవారం జరిగిన కీలక సమావేశంలో శ్రీ హరిచంద్ర నాయక్ బీజేపీలో చేరారు. అనతరం కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన పార్టీలు ఆయన అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ మూడు పార్టీలు ఏకగ్రీవంగా తీసుకున్న ఈ నిర్ణయంతో, భద్రాచలం మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి కూటమి తరపున ఆయన ఉమ్మడి మరియు సంయుక్త అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, భద్రాచలం అభివృద్ధి కోసం ఈ మూడు పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బలమైన నాయకత్వాన్ని అందిస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నుండి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, పసుమర్తి సతీష్, ముత్యాల శ్రీనివాస్; టీడీపీ నుండి కొడాలి శ్రీనివాసరావు, శ్రీ కుంచాల రాజారామ్, కోనేరు రాము, చిట్టిబాబు, శ్రీ కంభంపాటి సురేష్; అలాగే జనసేన పార్టీ నుండి బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొని హరిచంద్ర నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి ఉమ్మడి అభ్యర్థి జానవత్ హరిచంద్ర నాయక్ శనివారం నాడు నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు కూటమి నేతలు ప్రకటించారు.